క్లుప్తంగా

గోవులను సంరక్షించాలి



ఎంపీడీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న భజరంగ్‌దళ్ సభ్యులు

చింతపల్లి : గోవులను సంరక్షించి పర్యావరణాన్ని కాపాడాలని చింతపల్లి శాఖ భజరంగ్‌దళ్ అధ్యక్షుడు సోమరాజు ప్రదీప్‌కుమార్ కోరారు. ఈ మేరకు గోవులను సంరక్షించడంతో పాటు గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని కోరుతూ తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలతో పాటు ఎస్ఐకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవుల సంరక్షణకు అందరు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గజ్జ అభినవ్, గొడుగు శ్రీనివాస్, విశ్వ హిందూ పరిషత్ నాయకులు చనమోను రాములు, కుకుడపు రామకృష్ణ, శివర్ల రమేశ్, వెన్నం శేఖర్, మోర వెంకటరమణ, కొడిదాల శ్రీను, కె.శ్రీశైలం, జంగయ్య, కొప్పుల మహేశ్, వినోద్, కొప్పుల శివ, మహేశ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

చిన నర్సిరెడ్డికి నివాళి



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

హాలియా : తిరుమలగిరి(సాగర్) మండలంలోని తెట్టెకుంట గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు గజ్జెల జనార్దన్‌రెడ్డి తండ్రి గజ్జెల చిన నర్సిరెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమం మంగళవారం హాలియా పట్టణంలోని ఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గజ్జెల జనార్థన్‌రెడ్డితో పాటు పలువురు ఉపాధ్యాయులు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రతిభ గల విద్యార్థులకు చేయూత



విద్యార్థులకు నగదు అందజేస్తున్న ఆనంద్

మిర్యాలగూడ : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో, గురుకులాల్లో సీట్లు సాధించిన విద్యార్థులకు డాక్టర్ ఆనంద్ హరిప్రియలు ప్రోత్సాహకంగా నగదు మంగళవారం అందజేశారు. పదోతరగతి పదిమంది బాలికలకు, గురుకుల సీట్లు సాధించిన 15మంది విద్యార్థులకు స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఈనగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఇన్‌కమ్ ట్యాక్స్ కమిషనర్ జీవన్‌లాల్ లావుడియా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీనాయక్, ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మీ, టీజీయూఎస్ సైదులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలల్లో డిజిటల్ బోర్డులు



పైలాన్‌లోని ప్రభుత్వ ఆదర్శ ఉన్నతపాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ బ్లాక్‌బోర్డు

నాగార్జునసాగర్ : ఈ విద్యాసంవత్సరం నుంచి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని తరగతి గదుల్లో బ్లాక్ బోర్డు ల స్థానంలో డిజిటల్ బోర్డులను ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగానే పైలాన్‌కాలనీలోని ప్రభుత్వ ఆదర్శ ఉన్నతపాఠశాలలో ప్రభుత్వం సరఫరా చేసిన డిజిటల్ బోర్డును బిగించినట్లు ఆపాఠశాల హెడ్ మాస్టర్ శేషు తెలిపారు.

ముగిసిన వాలీబాల్ పోటీలు



మాట్లాడుతున్న సర్పంచ్ శంకర్

నిడమనూరు : మండలంలోని ముకుందాపురంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు మంగళవారం ముగిశాయి. పోటీల్లో మొదటి బహుమతి కీర్తి స్టూడియో, ద్వితీయ బహుమతి దామరచర్ల, తృతీయ బహుమతి దిర్సించర్ల, నాలగవ బహుమతి ముకుందాపురం ఫ్రెండ్స్ యూత్ గెలుపొందిందని వారికి షీల్డు, నగదు బహుమతులను అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేశ శంకర్, ఫ్రెండ్స్ యూత్ నిర్వాహకుడు శ్రీకాంత్, వ్యాయామ ఉపాధ్యాయుడు మైలార్‌శెట్టి సత్యనారాయణ, క్రీడాకారులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యం

● ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు



ఎమ్మెల్యే భాస్కర్‌రావుకు బతుకమ్మలు, కోలాటంతో స్వాగతం పలుకుతున్న అంగన్‌వాడీలు.



ఆలగడపలో కల్వర్టు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల్లో మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు తెలిపారు. మంగళవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో మహిళా సంక్షేమ దినోత్సవాన్ని మిర్యాలగూడ అర్బన్ సీడీపీఓ మమత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా అంగన్‌వాడీల ప్రతి నెలా రూ.13650, ఆశా కార్యకర్తలకు రూ.9,750 పారితోషికంగా అందించిన ఘనత కూడా కేసీఆర్‌దేనన్నారు. తెలంగాణ అభివృద్ధిలో సాటి, మహిళా సాధికారతతో మేటి అని అన్నారు. ఇళ్ల స్థలాలు ఉన్నవారికి గృహలక్ష్మి పేరుతో ఇళ్ల నిర్మాణం కోసం రూ.3లక్షలు అందించనున్నట్లు తెలిపారు. ముందుగా ఎమ్మెల్యే భాస్కర్‌రావుకు అంగన్‌వాడీ, ఆశవర్కర్లతో బోనాలు, బతుకమ్మలతో స్వాగతం పలికారు. ఆ తరువాత చిన్నారులు చేసి నృత్యాలు, అంగన్‌వాడీ టీచర్లు వేసిన కోలాటం ఎంతో ఆకట్టుకుంది. అనంతరం నియోజకవర్గంలోని 237 స్వయం సహాయ సంఘాలకు శ్రీనిధి కింద కోటీ రూ. 12లక్షలు, 220 స్వయం సహాయ సంఘాలకు బ్యాంకు రుణాలు రూ.24కోట్ల రూ.56లక్షల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఆర్డీఓ చెన్నయ్య, మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మోసిన్‌అలీ, వివిధ మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు నూకల సరళహన్మంతరెడ్డి, బాలాజీనాయక్, పోకల శ్రీవిద్య, నందిని, ఇరుగు మంగమ్మ, లలిత, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర కోటేశ్వర్‌రావు, మున్సిపల్ కమిషనర్ రవీందర్‌సాగర్, దామరచర్ల పీడీపీఓ చంద్రకళ, డీసీఎంసీ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, కౌన్సిలర్లు కుర్ర చైతన్య, అమృతం దుర్గసత్యంలతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

మిర్యాలగూడ : నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలంలోని ఆలగడప గ్రామంలో రూ.5లక్షలతో నిర్మించనున్న కల్వర్టు నిర్మాణ పనులను ఆయన రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు అధిక నిధులు విడుదల చేస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థినే గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూకల సరళహన్మంతరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ చిట్టిబాబు నాయక్, పీఏసీఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు సైదులుయాదవ్, నాయకులు గడగోజు ఏడుకొండలు, రాజయ్య పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు ప్రభుత్వం కృషి

● ఎమ్మెల్యే రవీంద్రకుమార్



స్త్రీ నిధి రుణాల చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికరతకు కృషి వేస్తుందని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని సాయి రమ్య ఫంక్షన్ హాల్లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళల స్వాలంబన కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను యావత్ దేశం ఆసక్తిగా చూస్తుందన్నారు. ఆడబిడ్డల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అనంతరం స్త్రీ నిధి చెక్కులను పంపిణీ చేసి మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గోపిరాం, జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి, ఎంపీపీలు మాధవరం సునీతజనార్ధన్‌రావు, వంగాల ప్రతాప్‌రెడ్డి, జెడ్పీటీసీలు మారుపాకల అరుణసురేష్‌గౌడ్, బాలు, వైస్ ఎంపీపీలు సుభాష్, అర్వపల్లి సరిత, ముత్యాలమ్మ, సీడీపీఓ లావణ్య, ఎంపీడీఓ శర్మ, శ్రీనివాస్‌గౌడ్, బాలయ్య, వల్లపురెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



వేములపల్లి : విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న ఉపాధ్యాయులు

వేములపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని రావులపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు మాలి జగన్‌మోహన్ అన్నారు. మంగళవారం మండలంలోని రావులపెంట జెడ్పీ హైస్కూల్‌లోని విద్యార్థులకు ఆయన ఉచిత పాఠ్య పుస్తకాలను అందజేసి మాట్లాడారు. 'మన ఊరు– మన బడి' కార్యక్రమంలో భాగంగా రావులపెంట పాఠశాలకు స్మార్ట్ తరగతి గదులు, గ్రీన్‌బోర్డులతోపాటు మౌలిక వసతులు సమకూర్చడం జరుగుతుందన్నారు. ఆంగ్ల మాధ్యమంలో బోధించడం వల్ల పరిసర గ్రామాల నుంచి విద్యార్థులకు అధిక సంఖ్యలో పాఠశాలకు వస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వినోద్‌కుమార్, అమరేందర్‌రెడ్డి, కృష్ణయ్య, శ్రీధర్‌కుమార్, చైతన్యలత, గుడిపాటి కోటయ్య, చాడ విజయనిర్మల, పెండెం నాగలక్ష్మీ, సక్కుబాయి, వీరయ్య పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాల పంపిణీ

కొండమల్లేపల్లి : నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మంద సత్యనారాయాణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల్లు శ్రీనివాస్, కొర్ర లోక్యనాయక్, శ్రీనయ్య, జనార్ధన్‌రెడ్డి, శ్రీపతిరావు, అశోక్‌రెడ్డి, చంద్రయ్య, కేవీటీ, నాగేంద్రమ్మ, సరస్వతి, సౌజన్య పాల్గొన్నారు.

మాడుగులపల్లి : మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో నిల్వ చేసిన పాఠ్యపుస్తకాలను మండలంలోని పలు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మంగళవారం ఎంఈఓ బాలాజీనాయక్ అందజేశారు. పాఠశాలలు ప్రారంభమైనందున విద్యార్థులకు త్వరగా పంపిణీ చేయాలని వారికి సూచించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఈ నెల 20న యూనిఫాంలను సైతం పంపిణీ చేయాలని సూచనా ప్రాయంగా నిర్ణయించారు. బుధవారం పలు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించనున్నట్లు ఆయా పాఠశాలల హెచ్ఎంలు తెలిపారు. కాగా ఎమ్మార్సీ భవనాన్ని ఎంపీడీఓ కార్యాలయానికి కేటాయించిన నేపథ్యంలో అందులోని సామగ్రిని త్వరితగతిన ఖాళీ చేస్తున్నట్లు సమాచారం.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

నిడమనూరు : 400కేవీ విద్యుత్ లైన్ పనులు జరుగుతున్నందున మండలంలోని బంకాపురం ఫీడర్‌కు నాలుగు రోజుల పాటు రోజూ నాలుగ గంటల పాటు విద్యుత్ సరఫరాలో నిలిపివేస్తున్న ట్రాన్స్ కో ఏఈ వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు. ఈనెల 14 నుంచి 18వ తేదీ వరకు ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఎల్‌సీ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆ సమయంలో విద్యుత్ సరఫరా నిలిపి వేయడం వల్ల ఫీడర్ పరిదిలోని బంకాపురం, వెనిగండ్ల, రాజన్నగూడెం, పూసలయ్య క్యాంపులకు విద్యుత్ సరఫరా ఉండదని రైతులు, వినియోగదారులు గమనించాలని ఆయన తెలిపారు.

ఆర్టీసీ డిపో ఎదుట ఎస్‌డబ్ల్యూఎఫ్ నిరసన



మిర్యాలగూడ ఆర్టీసీ డిపో ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు

మిర్యాలగూడ టౌన్ : ఆర్టీసీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ స్టేట్ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(ఎస్‌డబ్ల్యూఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆ సంఘం ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నేతలు మాట్లాడుతూ కార్మికులపై రోజు రోజుకు పెరుగుతున్న వేదింపులను తక్షణమే మానుకోవాలని, కార్మికులపై పని భారాన్ని తగ్గించాలని, రెండు వేతన సవరణలను అమలు చేయాలన్నారు. 2021లో విడుదల చేసిన ఉద్యోగ భద్రత సర్క్యులర్‌ను సవరించాలని, గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలను నిర్వహించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించి కార్మికులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం డిపో అధ్యక్ష, కార్యదర్శులు బాలయ్య, కె. రాములు, ట్రెజరరీ పగిళ్ల కృష్ణయ్య, నాయకులు వినయ్‌కుమార్, గాయం వెంటరమణారెడ్డి తదితరులున్నారు.

గిరిజన చైతన్య యాత్రను జయప్రదం చేయాలి



పెద్దవూరలో మాట్లాడుతున్న నాయకులు

పెద్దవూర : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కుందూరు జైవీర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాగార్జున సాగర్ నియోజకవర్గంలో సాగే గిరిజన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని పీసీసీ ప్రతినిధి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి కోరారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గేమ్యానాయక్‌తండాలో గిరిజన చైతన్య యాత్ర బుధవారం ఉదయం 8.55నిమిషాలకు ప్రారంభమవుతుందని తెలిపారు. యాత్ర మొదటి రోజు గేమ్యానాయక్‌తండా, జగ్‌రాంతండా, ఊట్లపల్లి, ఎర్రకుంటతండా, కేకేతండా, బాసోనిబావితండా మీదుగా వెళ్లి రాత్రి జయరాంతండాలో రాత్రిబస ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ రమావత్ శంకర్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, బైకాని లక్ష్మయ్య, గడ్డంపల్లి వినయ్‌రెడ్డి, సల్ల హన్మంతరెడ్డి, నాగిరెడ్డి, రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లకు రూ.లక్ష ఆర్థిక సాయం అందించాలి

దేవరకొండ : రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులాలకు అమలు చేస్తున్న రూ.లక్ష ఆర్థిక సాయం ముదిరాజ్ కుటుంబాలకు అందజేయాలని ఆ సంఘం దేవరకొండ పట్టణ అధ్యక్షుడు రాసమళ్ల నాగయ్య ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ(డీ)లో ఉండి రేషన్‌కార్డు కలిగిన ముదిరాజ్ కుటుంబాలకు బీసీ ఆర్థిక సాయం అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తూటుపల్లి శ్రీను,రెడ్డి శంకర్, పంగ అజయ్, కొప్పెర శ్రీను, పంగ శ్రీను, తూటుపల్లి రాంబాబు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఒరిజినల్ సర్టిఫికెట్లు సకాలంలో అందించాలి

కొండమల్లేపల్లి : తెలంగాణ రాష్ట్ర పోలీసు ఉద్యోగ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు సంబంధించి ఒరిజినల్ సర్టిఫికెట్లును ఆయా కళాశాల యజమాన్యాలు సకాలంలో అందించాలని ఎస్ఎస్‌యూఐ తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ ఎండీ.ఖదీర్ మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగానికి అర్హత సాధించిన అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఉందని, కాగా ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో వారివారి సర్టిఫికెట్లను పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పోలీసు ఉద్యోగానికి సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉన్న వారికి వారి ఒరిజినల్ సర్టికెట్లు ఇచ్చేలా తగిన చొరవ చూపాలని కోరారు.

బీసీ గురుకుల డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

నాగార్జునసాగర్ : మహాత్మాజ్యోతిబాపూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల గురుకుల విద్యాలయాలల్లో ఏర్పాటు చేసిన డిగ్రీ కళాశాలలలో ప్రవేశాలు ప్రారంభమైనట్లు నాగార్జునసాగర్ కళాశాల ప్రిన్సిపాల్ రజనీకాంత్ ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. ఈ విద్యాసంవత్సరంలో బీఏ, బీకాం, బీఎస్సీ గ్రూపుల్లో చేరేందుకు నిర్వహించిన ప్రవేశ అర్హత పరీక్షలో ర్యాంకు సాధించి ఎంపికైన విద్యార్థులను ఈనెల 12 నుంచి 17వరకు చేర్చుకుంటున్నట్లు తెలిపారు.అర్హత పొందిన వారంతా త్వరితగతిన రిపోర్ట్ చేయాలని కోరారు.

ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని నియంత్రించాలి



మాట్లాడుతున్న రోమన్‌కుమార్

మిర్యాలగూడ టౌన్ : ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని పూర్తిగా నియంత్రించాలని ఏబీవీపీ పట్టణ కార్యదర్శి రోమన్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం పాఠశాలలు ప్రారంభమైనందున తమ పిల్లలన పాఠశాలల్లో చేర్పించేందుకు వెళ్లితే అధిక ఫీజులన అడుగుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించిన పాఠశాలలపై విద్యాశాఖ ప్రత్యేక చర్యలను తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు కిరణ్, మనీష్, బాలకృష్ణ, రోహిత్, అహమేద్, తేజ, రాము, ఆఫామ్, హరి, హమంత్, మహేష్, సాంబ, వెంకట్, పాల్గొన్నారు.

దేవరకొండ : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యలమల గోపిచంద్ మంగళవారం ఒక ప్రకటనలో అధికారులను కోరారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా పేద, మధ్య తరగతి విద్యార్థుల నుండి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై సంబంధిత విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేగాకుండా అనుమతులు లేని విద్యా సంస్థలపై కేసులు నమోదు చేయాలన్నారు.

జాతీయ స్థాయిలో రాణించడం అభినందనీయం



ప్రవళికను అభినందిస్తున్న ఎమ్మెల్యే

దేవరకొండ : దేవరకొండ ప్రాంత క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించడం అభినందనీయమని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. దేవరకొండ మండలం ముదిగొండ గ్రామానికి చెందిన కొలుకులపల్లి ప్రవళిక ఇటీవల నిర్వహించిన నేషనల్ బాక్సింగ్ చాంపియన్ గేమ్స్‌లో గోల్డ్‌మెడల్ సాధించింది. మంగళవారం దేవరకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రవళికకు ఆయన శాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత క్రీడాకారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు టీవీఎన్ రెడ్డి, బాలయ్య, బొడ్డుపల్లి కృష్ణ పాల్గొన్నారు.

ప్రతి గ్రామంలో 500 మొక్కలు నాటాలి



తిరుమలగిరి : అల్వాలలో ఎస్ఎస్‌పీ స్థలాన్ని పరిశీలిస్తున్న డీఆర్‌డీఓ కాళిందిని

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 19న అన్ని గ్రామాల్లో గ్రామానికి 500 మొక్కల చొప్పున మొక్కలను నాటాలని డీఆర్‌డీఓ కాళిందిని తెలిపారు. సంపదవనం పేరుతో ప్రతి మండలంలో అనువైన ఎన్ఎస్‌పీ స్థలాల్లో అధిక సంఖ్యలో మొక్కలను నాటనున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే మండలంలోని అల్వాల గ్రామంలోని ఎన్ఎస్‌పీ స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. ఆమె వెంట ఎంపీడీఓ ఖాజాఅస్గర్ ఆలీ, స్థానిక సర్పంచ్ పెంకీసు పాపిరెడ్డి, ఈసీ శ్రీరాములు, ఏఈపీఆర్ సైదులు, టీఏ బాలిజీ, పంచాయతీ కార్యదర్శి జ్యోతి తదితరులు ఉన్నారు.

నిడమనూరు : సంపద వనాలు, లెనియర్ ప్లాంటేషన్ కోసం మండలంలోని వివిధ గ్రామాల్లో రోడ్లు, కాలువగట్ల వెంట స్థాలాలను అధికారులు పరిశీలించారు. మండలంలోని ఎర్రబెల్లి, గుంటిపల్లి, మారుపాక, ముప్పారం, నిడమనూరు గ్రామాల్లో మంగళవారం పర్యటించారు. ఎర్రగూడెం, గుంటిపల్లి, ఎర్రబెల్లిలలో మూడు కిలోమీటర్లు చొప్పున, వెనిగండ్లలో అర కిలోమీటర్ స్థలాలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్, నీటి పారుదల శాఖకు చెందిన మల్లయ్య, స్వయం ప్రకాష్, డీఈ సంపత్, ఏపీఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహిళల చదువు సమాజానికే వెలుగు



ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న కేసీఆర్ ఫౌండేషన్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి

నాగార్జునసాగర్ : మహిళల చదువు సమాజానికే వెలుగని కేసీఆర్ ఫౌండేషన్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహిళా సంక్షేమ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామీణ ప్రాంతాల్లో ప్రచారం చేసేందుకు నాగార్జునసాగర్‌లోని విజయవిహార్‌లో ప్రచార రథాన్ని ప్రారంభించి మాట్లాడారు. మగపిల్లలతో సమానంగా ఆడపిల్లలను చదివించాలనే వీడియోలను చూయిస్తూ గ్రామాల్లో ప్రచారం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నేటికీ తండాల్లో ఆడపిల్లల కన్న తల్లిని చిన్నచూపు చూస్తున్నారని ఆడపిల్లలే ఇంటికి దీపాలుగా మారిని వీడియోలను పెద్ద స్క్రీన్‌పై చూయిస్తూ గ్రామీణ మహిళలను చైతన్య పరుస్తున్నట్లు తెలిపారు. ఈ మండలానికి చెందిన గ్రామ వాసినని గ్రామీణ ప్రాంతాలకు ఉన్నత విద్యను చేరువా చేసేందుకు సాగర్‌లో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తే గతంలో ఉన్న నాయకులు సహకరించలేదని తెలిపారు. ఆ కళాశాలను రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు చెన్నుసుందర్‌రెడ్డి, సంజీవరెడ్డి, గాలిసైదిరెడ్డి, పెద్దవూర పీఏసీఎస్ మాజీ చైర్మన్ కంచర్ల సత్యనారాయణరెడ్డి, గడ్డం రవి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్సీని ఎంపీడీఓ కార్యాలయానికి కేటాయించొద్దు



ఎమ్మార్సీ భవనం ఎదుట నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

మాడుగులపల్లి : మండల కేంద్రంలో కొత్తగా నిర్మించిన ఎమ్మార్సీ భవనాన్ని ఎంపీడీఓ కార్యాలయానికి కేటాయించడాన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు వ్యతిరేకించారు. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఎమ్మార్సీ భవనం ఎదుట మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. పాఠ్య పుస్తకాల పంపిణీ, ఉపాధ్యాయులకు వృత్యంత్తర శిక్షణ, పాఠశాలల సమాచార సేకరణ, ప్రశ్నపత్రాల పంపిణీతోపాటు దివ్యాంగ విద్యార్థులకు ఐఆర్‌ఈటీ ద్వారా శిక్షణ ఇచ్చేందుకు అన్ని సౌకర్యాలతో ఎమ్మార్సీ భవనాన్ని నిర్మించి ఇప్పుడు రాత్రికిరాత్రే ఎంపీడీఓ కార్యాలయానికి అప్పగిస్తూ నిర్ణయం తీసుకోవడం ఏమిటని నిలదీశారు. మండల విద్యావ్యవస్థలో కీలకమైన ఎమ్మార్సీ భవనాన్ని మరో ప్రభుత్వ కార్యాలయం కోసం కేటాయించడం దిక్కుమాలిన చర్యగా అభివర్ణించారు. యథాతథంగా భవనాన్ని విద్యాశాఖకు అప్పగించాలని కోరుతూ ఇన్‌చార్జి తహసీల్దార్ శివశంకర్‌కు వినతిపత్రం అందజేశారు. విషయంపై కలెక్టర్‌కూ వినతిపత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల జేఏసీ మండల నాయకులు లక్ష్మణ్‌నాయక్, నర్సింహ నాయక్, రామచంద్రు, వెంకట్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, ఇఫ్తికర్ అలీ, వేణుగోపాల్‌రెడ్డి, రమేష్, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

గుర్రంపోడు : మండలంలో సీఎం సహాయ నిధి నుంచి లబ్ధిదారులకు మంజూరైన రూ.2లక్షల 20వేల విలువగల చెక్కులను జెడ్పీటీసీ గాలి సరితా రవికుమార్ మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ షేక్ మస్రత్ సయ్యద్ మియా, మండల బీఆర్ఎస్ నాయకులు గుండెబోయిన కిరణ్‌కుమార్, యాదగిరిరెడ్డి, సైదులు గౌడ్, కల్యాణ్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న జెడ్పీటీసీ

సకల జనుల సంక్షేమమే లక్ష్యం



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : సకల జనుల సంక్షేమమే లక్ష్యంగా సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ పని చేస్తుందని నాయకులు వజ్రగిరి అంజయ్య తెలిపారు. మంగళవారం స్థానిక అమరవీరుల స్తూపం వద్ద ఫ్రంట్ నాయకులు ఆ సంఘం కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. వెనుకబడిన వర్గాలకు జనాభా దామాషా ప్రకారం అన్నింట్లో వాటా కోసం పోరాటం చేస్తున్నారు. ఈ 21న మిర్యాలగూడ పట్టణంలోని ఆరోరా జూనియర్ కళాశాలలో నిర్వహించే నియోజకవర్గ స్థాయి సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు చేగొండి మురళియాదవ్, అంజయ్య, రాకేష్, నీలకంఠం, నరసింహా, శ్రీనివాస్, దేవరాజ్, రవి, అఖిల్, వినయ్ తదితరులున్నారు.

16న సర్వసభ్య సమావేశం

దేవరకొండ : ఈనెల 16న దేవరకొండ మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శర్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఆయా శాఖల మండల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలతో హాజరుకావాలని ఆయన సూచించారు. మండల పరిధిలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కార్యదర్శులు విధిగా హాజరు కావాలని కోరారు.

రోడ్డా.. పార్కింగ్ స్థలమా.?



వైన్‌షాపు ఎదుట రోడ్డును ఆక్రమించి నిలిపిన వాహనాలు

మాడుగులపల్లి: మండల కేంద్రంలోని వైన్‌షాపు వద్ద మందుబాబులు తమ వాహనాలను అడ్డగోలుగా నిలుపుతున్నారు. సగం రోడ్డును ఆక్రమించి నిలుపుతుండడంతో మాడుగులపల్లి– ఇందుగుల మధ్య రాకపోకలు సాగించే వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. వైన్‌షాపు పక్కనే పర్మిట్ రూమ్ సైతం ఉండడంతో మద్యం ప్రియులు గంటల కొద్ది వాహనాలను రోడ్డు వెంట నిలుపుతుండడంతో భారీ వాహనాలు సాఫీగా వెళ్లేందుకు వీళ్లేకుండాపోతోంది. మందుబాబుల నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున పోలీసులు వెంటనే స్పందించి రోడ్డుపై వాహనాలు నిలుపకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.